క్లుప్తంగా

రాజయ్యకు ప్రశంసాపత్రం



ప్రశంసాపత్రం అందుకుంటున్న రాజయ్య

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన కొండేటి రాజయ్య బుధవారం గవర్నర్ తమిళిసై చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఇప్పటికి 53 సార్లు రక్తదానం చేసిన రాజయ్య బుధవారం రాజ్‌భవన్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరంలో 54వ సారి రక్తదానం చేశారు. ఎక్కువసార్లు రక్తదానం చేసిన రాజయ్యకు గవర్నర్ ప్రశంసాపత్రం అందించి అభినందించారు. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కన్వీనర్ కావేటి రాజ్‌గోపాల్ ఉన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం



సీఐకి మొక్క అందిస్తున్న ఎస్సైలు

సుల్తానాబాద్: శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని సీఐ కర్రె జగదీష్ అన్నారు. పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఆయన సీఐగా బాధ్యతలు స్వీకరించారు. సుల్తానాబాద్ ఎస్సైలు విజేందర్, వినీత, అశోక్‌రెడ్డి, జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ సీఐకి మొక్క అందించి స్వాగతం పలికారు.

పెద్దపల్లి సీఐగా అనిల్‌కుమార్



అనిల్‌కుమార్

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి సీఐగా అనిల్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి సీఐ ప్రదీప్‌కుమార్ కరీంనగర్ రూరల్‌స్టేషన్‌కు బదిలీ కాగా పెద్దపల్లి సీఐగా అనిల్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు.

కుమ్మరికుంటలో బీరన్న పట్నాలు



బీరన్న పట్నాల్లో నల్ల మనోహర్‌రెడ్డి

జూలపల్లి: మండలంలోని కుమ్మరికుంటలో కురుమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీరన్న పట్నాలు ఘనంగా బుధవారం నిర్వహించారు. జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, బీఆర్‌ఎస్ యువ నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి పట్నాల్లో పాల్గొని మొక్కులు చెల్లించారు. సర్పంచ్ సంతోష్‌రావు, ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశ్‌యాదవ్, కురుమ సంఘం నాయకులు కొమురయ్య, రాయమల్లు, రాజు పాల్గొన్నారు.

మాలావత్ పూర్ణకు సన్మానం



జ్యోతినగర్: ప్రపంచంలోని ఏడు అత్యంత ఎత్తైన శిఖరాలను అధిరోహించిన మాలావత్ పూర్ణను బుధవారం పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని జ్యోతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బిజయ్‌కుమార్ సిగ్దర్ డీజీఎం (హెచ్‌ఆర్), అధికారుల సంఘం ప్రతినిధులు సోమ్లా నాయక్ సన్మానించారు.

విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు



మల్లయ్యపల్లెలో ప్రతిష్ఠ మహోత్సవాలు

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని ఆరెపల్లి పంచాయతీ పరిధిలోని మల్లయ్యపల్లెలో బుధవారం గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు ఎంపీటీసీ సదానందం దంపతులను సన్మానించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ పాల్గొన్నారు.

కుర్చీలు, ఆట వస్తువులు అందజేత

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ చైతన్యపురి కాలనీ అంగన్‌వాడీ కేంద్రానికి బుధవారం జన అధికార సమితి అధ్యక్షుడు, బీసీ అడ్వకేట్ ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల్లి వెంకటేశ్వర్లు జ్యోతిగాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుర్చీలు, ఆట వస్తువులు అందజేశారు.

చెరువుమట్టి.. పంట పొలాలకు పుష్టి

- ఉపాధి కూలీలతో చెరువుల్లో పూడికతీత
- పొలాల్లో పోయించుకుంటున్న రైతులు
- చెరువు మట్టితో ప్రయోజనాలు
- ట్రాక్టర్ ఖర్చులు ప్రభుత్వమే భరించాలని కోరుతున్న అన్నదాతలు



నర్సాపూర్ చెరువులో ట్రాక్టర్‌లో మట్టి నింపుతున్న ఉపాధిహామీ కూలీలు (ఫైల్)

ఎలిగేడు: ఉపాధిహామీ పథకం కూలీలకే కాదు, రైతులకూ మేలు చేస్తోంది. పంటల సాగులో అడ్డగోలుగా రసాయనిక ఎరువుల వినియోగం పెరిగి భూసారం క్షీణిస్తోంది. అనుకున్న దిగుబడి రాకపోగా పెట్టుబడి పెరిగి రైతులు ఆర్థికంగా నష్టాల పాలవుతున్నారు. రైతులు సేంద్రియ ఎరువుల ప్రాధాన్యం గుర్తించి చెరువుల్లోని మట్టిని తమ పంటపొలాలకు తరలించుకుంటున్నారు. చెరువుల్లో పూడికతీత పనులు ఉపాధిహామీ కూలీలతో చేయిస్తున్నారు. కూలీలు తీసిన మట్టిని ట్రాక్టర్లలో రైతులు పంట పొలాలకు తరలిస్తున్నారు. ఈ మట్టిని పొలాల్లో వేసుకోవడంతో సేంద్రియ ఎరువుగా పనిచేసి భూసారం పెరిగి పంటల దిగుబడి పెరుగుతుందని అధికారులు చెప్తున్నారు.

రెండు చెరువుల్లో పూడికతీత పనులు..

ఎలిగేడు మండలంలో 12 గ్రామాలు ఉండగా రెండు గ్రామాల్లోని చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టారు. మండలంలోని నర్సాపూర్, ధూళికట్ట గ్రామాల్లోని చెరువుల్లో ఉపాధిహామీలో పూడికతీత పనులు చేపట్టారు. ఉపాధికూలీలు చెరువుల్లోని మట్టిని తీసి ట్రాక్టర్‌లో పోస్తుండగా రైతులు సొంత ఖర్చులతో మట్టిని ట్రాక్టర్‌లో పంట పొలాలకు తరలిస్తున్నారు. గతంలో చెరువులోని మట్టిని ప్రభుత్వమే ఉచితంగా ట్రాక్టర్‌లో సరఫరా చేసేదని, ఇప్పుడు కూడా ప్రభుత్వమే సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

చెరువు మట్టితో ప్రయోజనాలు..

చెరువుమట్టితో పంటపొలాలు సారవంతమవుతాయని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. పొటాషియం, జింక్, నత్రజని, భాస్వరం, బోరాన్ వంటి పోషకాలు పెరుగుతాయని వారు చెప్తున్నారు. పంటలో తేమశాతం పెరగడంతో నీటి వినియోగం తగ్గుతుందని, చెరువుమట్టి వేసుకున్న పంట భూముల్లో క్రిమిసంహారక మందుల వాడకం ఎకరానికి రూ.3వేల పెట్టుబడి తగ్గుతుందని అధికారులు వెల్లడిస్తున్నారు.

ఉచితంగా అందించాలి



చెరువుల్లోని పూడికతీత మట్టి పంటలకు ఎంతో మేలు చేస్తుంది. సేంద్రియ ఎరువుగా పనిచేస్తుంది. ఉపాధిహామీ పథకంలో చెరువుల్లో కూలీలతో పూడికతీత పనులు చేయిస్తున్నారు. ప్రభుత్వం పూడికతీత మట్టిని రైతులకు ఉచితంగా సరఫరా చేయాలి.

– రాజయ్య, రైతు, ధూళికట్ట, ఎలిగేడు

రైతులే ఖర్చు భరించాలి



ఉపాధిహామీ కూలీలతో చెరువుల్లోని మట్టి తవ్వించి ట్రాక్టర్‌లో పోయిస్తాం. చెరువుల నుంచి పంట పొలాలకు ట్రాక్టర్‌లో తీసుకెళ్లేందుకు రైతులే ఖర్చు భరించాలి. పూడికతీత మట్టి పంట పొలాలకు మేలు చేస్తాయి. ఆసక్తి గల రైతులు ట్రాక్టర్‌లో మట్టిని తరలించి పొలాల్లో పోయించుకోవాలి.

– సదానందం, ఈజీఎస్ ఏపీవో, ఎలిగేడు

భూసారం పెరుగుతుంది



చెరువు మట్టిని పంటపొలాలకు వాడుకోవడంతో భూమి సారవంతమవుతుంది. అధిక దిగుబడి వచ్చేందుకు దోహదపడుతుంది. పంటలకు కావాల్సిన పోషకాలు సమృద్ధిగా పెరుగుతాయి. తొలకరి వర్షం కురిసేలోగా రైతులు పంట పొలాలకు చెరువుమట్టిని తరలించాలి.

– ఉమాపతి, ఏవో, ఎలిగేడు

అయ్యప్ప ఆశీస్సులు అందరిపై ఉండాలి



ఇరుముడి కొబ్బరికాయ సమర్పిస్తున్న పుట్ట మధు


యైటింక్లయిన్‌కాలనీ: శ్రీధర్మశాస్త అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో పంచలోహ విగ్రహ పునఃప్రతిష్ఠాపన సందర్భంగా బుధవారం ఆలయ ప్రధాన గురుస్వామి శ్రీఅద్దెంకి సారంగచారి ఆధ్వర్యంలో శబరిమలకు వెళ్లేందుకు చేపట్టిన ఇరుమడి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నెయ్యితో కూడిన ఇరుముడి కొబ్బరికాయను మాజీ కార్పొరేటర్ స్టాలిన్‌గౌడ్ ఇరుముడిలో సమర్పించారు. ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

పంచాయతీ భవనం ప్రారంభం

కమాన్‌పూర్: కమాన్‌పూర్‌లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని బుధవారం జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, సర్పంచ్ నీలం సరితతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీచైర్మన్ మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించడానికి సీఎం కేసీఆర్ నూతన జిల్లాలు, మండలాలు, గ్రామాలను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాసకొండ లక్ష్మి, ఉపసర్పంచ్ బొజ్జ రాజసాగర్, ఎంపీటీసీ కోలేటి చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, నాయకులు గుర్రం లక్ష్మిమల్లు, ఎంపీడీవో విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

సర్వర్ బిజీతో తప్పని తిప్పలు

- రూ.లక్ష రుణం కోసం అధిక సంఖ్యలో వస్తున్న దరఖాస్తులు
- సర్వర్ మొరాయించడంతో ఇబ్బందుల్లో దరఖాస్తుదారులు



పనిచేయని మీసేవ సర్వర్

సుల్తానాబాద్: కులం, నివాసం సర్టిఫికెట్ల కోసం కుప్పలు దరఖాస్తులు అధికంగా వస్తున్నాయి. గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ మీసేవ పోర్టల్ బుధవారం పనిచేయకపోవడంతో ఉద్యోగులు ఇబ్బంది పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం పలు బీసీ కులాలకు రూ.లక్ష రుణం ప్రకటించడంతో పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల ప్రజలు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకొని కార్యాలయానికి పంపిస్తున్నారు. మూడురోజుల నుంచి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పూర్తయ్యాయని మీసేవ ద్వారా దరఖాస్తుదారుకు సెల్‌కు మెసేజ్ రాకపోవడంతో లబ్ధిదారులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. వెంటనే జిల్లా అధికారులు మీసేవ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

ధ్రువపత్రాల జారీ కోసం ఎదురుచూపులు

ధర్మారం: తహసీల్దార్ కార్యాలయం నుంచి వివిధ రకాల సర్టిఫికెట్లు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి సర్వర్ బిజీతో ధ్రువీకరణ పత్రాలు జారీకాక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అందిస్తున్న రూ.లక్ష రుణం కోసం అవసరమైన సర్టిఫికెట్ల కోసం ధర్మారం తహసీల్దార్ కార్యాలయంలో ఆశావహులు దరఖాస్తు చేసుకుంటున్నారు. దరఖాస్తులు చేసుకునేందుకు రావడంతో తహసీల్దార్ కార్యాలయం కిటకిటలాడుతోంది. ఆన్‌లైన్ ద్వారా తహసీల్దార్ కార్యాలయానికి చేరిన దరఖాస్తులకు సర్టిఫికెట్లు జారీ చేయడానికి సర్వర్ బిజీగా ఉండడంతో రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని దరఖాస్తుదారులు వాపోతున్నారు.

రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

జూలపల్లి: రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బాలరాజుపల్లెలో ఆర్జీఎస్‌ఏ నిధులు రూ.20లక్షలతో నిర్మించనున్న పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. చీమలపేటలో ఆర్జీఎస్‌ఏ నిధులు రూ.20లక్షలతో నిర్మించిన పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం పంచాయతీ కార్యాలయానికి భూమి ఉచితంగా ఇచ్చిన తొంటి బుచ్చన్న, రవిని సన్మానించారు. ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, సర్పంచ్ తొంటి పద్మ బుచ్చన్న, ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, ఎంపీటీసీ శ్రీనివాస్, వైస్ఎంపీపీ రమేశ్, ఎంపీడీవో వేణుగోపాలరావు, డీటీ అబూబకర్, డీఈ శంకరయ్య, ఏఈ, ఎంపీవో కిరణ్, ఎంపీవో సదానందం, సర్పంచులు నర్సింహయాదవ్, సంతోశ్‌రావు, కుంటూరి రాజయ్య, ఉపసర్పంచులు ముత్యాల పావని, తిరుపతి ఉన్నారు.

ఉత్తమ ఫార్మాసిస్టుకు ప్రశంసాపత్రం



ప్రశంసాపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కాల్వశ్రీరాంపూర్ పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్న వంగ సుధాకర్‌రెడ్డి ఉత్తమ ఫార్మాసిస్టుగా ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలో బుధవారం సుధాకర్‌రెడ్డికి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఉత్తమ ఫార్మాసిస్టు ప్రశంసాపత్రం అందించారు. జేసీ లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.

సీఎస్పీ కార్మికులను నియమించాలి



మాట్లాడుతున్న రాజారెడ్డి

గోదావరిఖని: ఐఈడీ స్టడీ ప్రకారం ఆర్జీ–1 సీఎస్పీలో కార్మికులను నియమించి పనిఒత్తిడి తగ్గించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సీఎస్పీలో ఏర్పాటు చేసిన గేట్‌మీటింగ్‌లో మాట్లాడారు. సీఎస్పీ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ డ్యూటీలు చేయాల్సి వస్తోందన్నారు. బొగ్గు దుమ్ము, ధూళితో అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. చుట్టుపక్కల ఉన్న జీడీకే–1, 2, 2ఏ గని కార్మికులు బొగ్గు దుమ్ముతో ఇబ్బంది పడుతున్నారని, ఈ ప్రాంతంలో వాటర్ స్ప్రేపైపులను ఏర్పాటు చేయాలని సూచించారు. యాక్టింగ్ కార్మికులకు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. నాయకులు మెండె శ్రీనివాస్, వేణుగోపాల్‌రెడ్డి, తుమ్మల కృష్ణారెడ్డి, జలగం సత్యనారాయణరావు, వంగల శివరాంరెడ్డి, రవీందర్‌రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦భాష తీరు మార్చుకోవాలి

సుల్తానాబాద్: మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు భాష తీరు మార్చుకోవాలని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి అన్నారు. పట్టణంలోని సుగ్లాంపల్లిలో బుధవారం వార్డు ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ మమత మాట్లాడుతూ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు విమర్శిస్తున్నారని అన్నారు. మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కల్వల శ్రీనివాస్, పట్టణంలోని ఒకటో వార్డ్ ఇన్‌చార్జి సురేశ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

✦గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠాపన

జూలపల్లి: మండలంలోని అబ్బాపూర్‌లో గ్రామ దేవతలైన భూలక్ష్మి, శ్రీలక్ష్మి, బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు బుధవారం కనులపండువగా జరిగాయి. మూడురోజులుగా దేవతా విగ్రహాలకు వేద పండితులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. భూలక్ష్మి, శ్రీలక్ష్మి, బొడ్రాయి విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. వేద పండితులు చెరుకుపల్లి శ్రీనివాస్ శర్మ, ముస్త్యాల దీక్షిత్ శర్మ, దేవరాజ్, రంజిత్ శర్మ పాల్గొన్నారు.

✦ప్రతిష్ఠాపనోత్సవాల్లో మాజీ ఎంపీ వివేక్

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని తెనుగువాడలో భూలక్ష్మి, మహాలక్ష్మి సహిత బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి, నాయకులు జి.సురేశ్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

✦వృద్ధాశ్రమం సందర్శన

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వరకృప వృద్ధాశ్రమాన్ని బుధవారం ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సునీల్‌కుమార్ సందర్శించారు. సునీల్‌కుమార్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా కుటుంబ సభ్యులతో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు, నిత్యావసరాలు అందజేశారు. ఎన్టీపీసీ హెచ్‌ఆర్ ఏజీఎం బిజయ్‌కుమార్, సంస్థ అధ్యక్షుడు పిటి స్వామి, డైరెక్టర్ జి.సత్తయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

✦ఆర్థికసాయం అందజేత

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్‌కు చెందిన దివ్యాంగుడైన సమ్మయ్య కూతురు వివాహానికి కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ రూ.5వేల నగదు, పట్టు చీర పంపించగా కేసీఆర్ సేవాదళం జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల కాంతయ్య అందజేశారు. పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గు యాదగిరి, కేసీఆర్ సేవాదళం జిల్లా ఉపాధ్యక్షుడు బింగి రాజు, సురేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

✦సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కమాన్‌పూర్: మండల కేంద్రానికి చెందిన జూల అమృతకు రూ.29,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం అందజేశారు. ఎంపీపీ రాసకొండ లక్ష్మి, సర్పంచ్ నీలం సరిత, ఎంపీటీసీ కోలేటి చంద్రశేఖర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఉపసర్పంచ్ సాగర్ పాల్గొన్నారు.

న్యాయం చేయండి



మాట్లాడుతున్న ఆర్డీవో వీరబ్రహ్మచారి

మంథని: జిల్లాలో నూతనంగా నిర్మించనున్న జాతీయ రహదారి కింద భూములు కోల్పోతున్న తమకు సరైన న్యాయం చేయాలని బాధిత రైతులు మంథని ఆర్డీవో వీరబ్రహ్మచారికి విన్నవించారు. ముత్తారం మండల రైతులతో స్థానిక గ్రామపంచాయతీలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బాధిత రైతులు పలు సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. భూములు ఎక్కువగా కోల్పోతుంటే తక్కువగా చూపించారని, బోర్లు, మోటార్లు, ఇతరత్రా తాము నష్టపోతుంటే వాటిని జాబితాలో చేర్చలేదన్నారు. రీ సర్వే చేయించి సరైన పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. రైతుల డిమాండ్లు విన్న ఆర్డీవో సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామన్నారు. తహసీల్దార్ వరందన్, డిపివో రవీందర్ ఉన్నారు.

న్యూబైక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

జ్యోతినగర్: ఎన్టీపీసీలోని సిద్ధి వినాయక హీరో షోరూంలో బుధవారం బీఎస్6 టెక్నాలజీతో మార్కెట్‌లోకి వచ్చిన ప్యాషన్‌ప్లస్ బైక్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రారంభించారు.

గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం గుంటూరుపల్లి గ్రామంలో ఊరు పోచమ్మ, మదనపు పోచమ్మ దేవతల విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమంలో బుధవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు. సర్పంచ్ పసుపుల నాగలక్ష్మి, ఉపసర్పంచ్ మెట్టు రాందాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు రాగం శ్రీనివాస్, పల్లె శ్రీనివాస్ పాల్గొన్నారు.

బియ్యం, పెళ్లి చీరలు అందజేత

ఎలిగేడు: మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన పల్లెర్ల లత–నర్సయ్యగౌడ్ దంపతుల కూతురు వివాహానికి బియ్యం, పెళ్లి చీర అందించారు. ముప్పిరితోటకు చెందిన గణవేని మల్లమ్మ–కీ.శే రాయమల్లు దంపతుల కూతురు వివాహానికి బియ్యం, పెళ్లి చీర బుధవారం ఏగోలపు కుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్యగౌడ్ అందజేశారు. అమరగాని ప్రదీప్‌కుమార్‌గౌడ్, చీకటి సంతోష్‌గౌడ్, మారం సాగర్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, భూసారపు శ్రీనివాస్‌గౌడ్, తిరుపతిగౌడ్, పిల్లి శంకరయ్య, శారద, కనుకయ్య, రాంచందర్‌రావు పాల్గొన్నారు.

బీరప్ప కల్యాణంలో మక్కాన్‌సింగ్ దంపతులు



కల్యాణంలో పాల్గొన్న మక్కాన్‌సింగ్ దంపతులు

పాలకుర్తి: మండల కేంద్రంలో యాదవ కులస్తుల ఆధ్వర్యంలో బీరప్ప కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్నం, అమ్మవారికి బోనాలు సమర్పించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దంపతులు పాల్గొన్నారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకటస్వామి, మంథని నియోజకవర్గ నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి మొక్కులు చెల్లించారు.

కాంగ్రెస్‌తోనే ప్రజల సమస్యలు పరిష్కారం



ప్రజలతో మాట్లాడుతున్న విజయరమణారావు

సుల్తానాబాద్‌రూరల్: కాంగ్రెస్ పార్టీతోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు విజయరమణారావు అన్నారు. మండలంలోని చిన్నకల్వల, గొల్లపల్లి గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మాజీ ఎమ్మెల్యే ఇంటింటా తిరిగి పార్టీ పథకాలు, హామీల గురించి వివరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం వస్తే నీళ్లు, నిధులు, నియామకాలు వస్తాయని అనుకుంటే నిరాశే మిగిలిందని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీశ్, నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు



సమస్యలు తెలుసుకుంటున్న దాసరి ఉష

ఓదెల: పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు ఎలాంటి అభివృద్ధి చేయలేదని, బహుజనుల రాజ్యంతో బతుకులు మారుతాయని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. ఓదెలలో బుధవారం ఇంటింటా ఉష అనే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పల్లెపల్లెకు బీఎస్పీ.. ప్రగతిభవన్‌కు ఆర్‌ఎస్పీ అని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు దాసరి హనుమయ్య, జిల్లా ఇన్‌చార్జి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు తోట వెంకటేశ్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల భవిష్యత్‌కు ఎన్టీపీసీ కృషి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే చందర్, ఈడీ సునీల్‌కుమార్, మేయర్ అనిల్‌కుమార్

జ్యోతినగర్: బాలికల ఉజ్వల భవిష్యత్తుకు ఎన్టీపీసీ సంస్థ కృషి చేయడం అభినందనీయమని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం ఎన్టీపీసీ రామగుండం పర్మనెంట్ టౌన్‌షిప్‌లోని కాకతీయ ఆడిటోరియంలో సీఎస్సార్ ఆధ్వర్యంలో బాలికా సాధికారత మిషన్–2023 శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఈడీ సునీల్‌కుమార్, మేయర్ అనిల్‌కుమార్, కార్పొరేటర్ కొలిపాక సుజాతతో కలిసి పాల్గొన్నారు. ఈడీ మాట్లాడుతూ సమాజంలో బాలికల జీవితాల్లో, వారి కుటుంబాల్లో కూడా మార్పు రావాలని సూచించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం

రామగుండం: పట్టణ పరిధిలోని 20వ డివిజన్ రహ్మత్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం అక్షరాభ్యాసం, అన్నప్రాసన నిర్వహించారు. సరస్వతీ పూజలో కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ పాల్గొన్నారు. కేంద్రం నిర్వాహకురాలు గుర్రాల శ్రీదేవి, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

వైభవంగా ఎల్లమ్మతల్లి పట్నం



ఉత్సవాల్లో బీజేపీ నాయకులు

ఎలిగేడు: మండల కేంద్రంలో గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ పట్నాలు, ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఎల్లమ్మ పట్నం వైభవంగా నిర్వహించారు. బీజేపీ సీనియర్ నేత, పెద్దపల్లి మాజీ ఎంపీ జి.వివేక్, బీజేపీ నాయకులు గొట్టిముక్కుల సురేశ్‌రెడ్డి, ఏగోలపు సదయ్యగౌడ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి హాజరై ఎల్లమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడసంఘం అధ్యక్షుడు అడ్డగుంట శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ఏగోలపు నాగరాజు, కార్యవర్గసభ్యులు రాజు, రాములు, అజయ్, శ్రీనివాస్, ఉమాశంకర్, చంద్రయ్య, ప్రదీప్ పాల్గొన్నారు.